నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 29, జులై 2024




# మావోయిస్టుల యుద్ధం ఎవరిపైన?

- పాలకుల మీదనా? బాలకుల మీదనా?
- మావోయిస్టుల చర్యల వల్ల బలవుతున్న అమాయక ప్రజలు
- ఆదివాసీలు అడవికి వెళ్ళే పరిస్థితి లేదు
- జీవనాధారం కోల్పోతున్న ఆదివాసీలు
- మందు పాతరల వల్ల బలవుతున్న పసిప్రాణాలు

2లో



## అంగన్వాడీ గుడ్లలో
# పిండం ప్రత్యక్షం

- కుళ్లిన గుడ్లు... సైజు కూడా తక్కువే...
- అశ్వాపురంలో తాజాగా వెలుగులోకి...
- కమీషన్లకు ఆశపడి పట్టించుకోని అధికారులు
- గుడ్లు తినకుండా పారవేస్తున్న గర్భిణులు, బాలింతలు
- గుడ్లు ఇవ్వకుండానే థంబ్ వేయించుకుంటోన్న కాంట్రాక్టర్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మనం ఇంతకు ముందు చాలా సార్లు అంగన్ వాడీ కేంద్రాల్లో కుళ్లిన, నాసిరకం కోడి గుడ్లను సరఫరా చేస్తున్నారని వార్తలు, సోషల్ మీడియాల ద్వారా విన్నాం... చూశాం కదా... కానీ ఇప్పుడు ఏకంగా ఆ కోడి గుడ్లలో పిండం తయారవుతున్నట్లు... ఎదుగుదల చెందుతున్నట్లు చూడాల్సిన రోజులు వచ్చాయి... వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాలకు మూడు సెక్టార్లుగా మల్లెల మడుగు, అశ్వాపురం, మిట్టగూడెం సెక్టార్లలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, మినీ సెంటర్ల పేర్లతో ఆయా కేంద్రాల్లో బాలింతలకు, పిల్లల సంరక్షణకు పౌష్టికాహారం అందిస్తారు. ఇందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖజానా ద్వారా నిధులతో కోట్లాది రూపాయలు వెచ్చించి తల్లి పిల్లలకు ఎటువంటి అనారోగ్యం కలగకుండా సరైన పోషకాహారం అందించాలని చేపట్టిన మహత్తరమైన కార్యక్రమాన్ని నీరుగారుస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు మండి పడుతున్నారు.

వివరాలు 2లో..




# కేటు
# డూప్లికేటు

- నాణ్యత రహిత వస్తువులు అమ్మడమే లక్ష్యం
- పది రోజుల్లోనే మూడు మోటర్లు మార్చిన వైనం
- అమాయక గిరిజనలే పెట్టుబడి ఆదాయం
- అధికార యంత్రాంగం ఉందా లేదా అని ప్రశ్నిస్తున్న మండల ప్రజలు
- గంట గంటకు రేటు మారుస్తున్న వైనం
- ప్రజలను మోసగిస్తున్న ఎలక్ట్రికల్ షాప్ యాజమాన్యంపై చర్యలు ఉండవా....?

**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** ఎవడు ఎటు పోతే నాకేంటి నా దారి డూప్లికేట్ దారి నన్ను ఆపేదెవరు అధిక ఆదాయమే లక్ష్యంగా నాణ్యత రహిత వస్తువులను సామాన్య గిరిజనులను అమ్ముతూ అధిక లాభాలను అర్జిస్తున్న ఎలక్ట్రికల్ షాప్ యాజమాని పై చర్యలు ఉండవా అని మండల ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఓ ఎలక్ట్రికల్ షాప్ యాజమాని దందా అంతా కాదు ఇంత కాదు సామాన్య ప్రజలు ఎంతో నష్టపోయేంత నేను అమ్మే వస్తువు డూప్లికేట్ అయితే నన్ను ఎవరు ఏం చేస్తారు అని ధీమా వ్యక్తం చేస్తున్న ఎలక్ట్రిషన్ యాజమాని. మండల ప్రజలు నష్టపోయిన బాధితులు మాత్రం అధికార యంత్రంగంపై ఎలక్ట్రికల్ షాప్ యాజమాని పై మండిపడుతున్నారు.

2వ పేజీలో...

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించండి..

- కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తా..
- ప్రతి ఒక్క యువజన కార్యకర్తకు అండగా ఉంటా..
- సొంత వ్యయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు..
- యువజన కాంగ్రెస్ నాయకులు వేముల నరేష్..

3లో



## గోదావరి పూర్తిస్థాయిలో తగ్గే వరకు వరద బాధితులను పునరావాస కేంద్రాలలోనే ఉంచాలి

వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్



**భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్)-** భద్రాచలంవద్ద గోదావరి వరద క్రమ క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీ, అశోక్ నగర్ కాలనీ ప్రజలు వరద పూర్తిస్థాయిలో తగ్గేవరకు పునరావాస కేంద్రాల్లోనే ఉంచాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అధికారులకు సూచించారు.

2వ పేజీలో...




## నేడు ప్రజావాణి రద్దు

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్ )-** ఈనెల 29వ తేదీ సోమవారం బోనాల పండుగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

# మావోయిస్టుల యుద్ధం ఎవరిపైన?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజా యుద్ధం చేస్తున్నామని చెబుతున్న మావోయిస్టుల చర్యల వల్ల అమాయకులే బలవుతున్నారా? భద్రతా బలగాలే లక్ష్యంగా వారు అమర్చుతున్న ల్యాండ్ మైన్ లకు అమాయక ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారా? మావోయిస్టులు అమర్చిన మందు పాతరల వల్ల ఆదివాసి చిన్నారులు ప్రాణాలు కోల్పోవడంతో కన్న తల్లులకు కడుపు కోత మిగుల్చుతున్న సంఘటనలు చూస్తే ఇది నిజమనే నిర్ధారణ అవుతుంది. ప్రజల కోసమే పోరాడుతున్నామని చెప్పే మావోయిస్టుల ఈ చర్యల వల్ల వారు ప్రజా వ్యతిరేకతనే మూట కట్టుకుంటున్నారని చెప్పవచ్చు. చత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ముద్వేండి గ్రామంలో ముక్కు పచ్చలారని ఆరు నెలల బాలిక ఐఈడీ పేలి మృతి చెందిన సంఘటన మరువకముందే అదే గ్రామంలో మరొక 10 ఏళ్ల బాలుడు మందు పాతర పేలి తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ముద్వెండి గ్రామ పటేల్ పారాకు చెందిన కవాసి హిడ్మా అనే పదేళ్ల బాలుడు మేకలు మేపేందుకు తమ గ్రామ సమీపంలోని అడవికి వెళ్లి అక్కడ మావోయిస్టులు అమర్చిన ఐఈడీపై కాలు వేయగా అది పేలడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ సమాచారం తెలిసిన సీఆర్పీఎఫ్ బలగాలు బాలుడిని ఎంతో ప్రయాస కోర్చి అడవిలో ఉన్న వాగులను దాటించి తమ క్యాంపులో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రమైన బీజాపూర్ కు తరలించారు. బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మానవత్వం ఉన్నవారిని ఎవరినైనా కలచి వేస్తుంది. మావోయిస్టులు పాలకులపై జరుపుతున్న యుద్ధంలో ఎక్కువ శాతం ప్రజలే నష్టపోతున్నారు. అటవీ గ్రామాలలో నివసించే ఆదివాసీలు తమ జీవనం కోసం అడవి పైనే ఆధారపడతారు. అటవీ ఉత్పత్తుల సేకరణ కోసం నిత్యం అడవిలోకి వెళ్లవలసి వస్తుంది.కానీ ప్రస్తుతం ఆదివాసీలు అడవిలోకి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. మావోయిస్టుల చర్యల వల్ల అధిక శాతం ప్రజలే బలవుతుండడంతో వారి యుద్ధం పాలకుల పైనా లేక ప్రజల పైనా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. గతంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలి బాలిక మృతి చెందినప్పుడు ముద్వేండి గ్రామానికి చెందిన ప్రజలు, ప్రజా సంఘాలు మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేపట్టారు. ప్రజా సంఘాలు హక్కుల సంఘాలు బాలిక మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ మావోయిస్టులకు ఈ చర్యలు తగవని చెబుతూ ప్రదర్శనలు నిర్వహించారు. ప్రస్తుతం అదే గ్రామంలో మళ్లీ అలాంటి సంఘటనే పునరావృతం కావడంతో ప్రజా సంఘాలు హక్కుల సంఘాలు ఈసారి ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# అంగన్వాడీ గుడ్లలో పిండం ప్రత్యక్షం

మొదటి పేజీ తరువాయి

అయితే మండలంలోని ఆయా అంగన్ వాడీలలో కోడి గుడ్ల నుంచి కోడి పిండం ప్రత్యక్షం కావడం కల కలం రేపుతోంది. ఇలాంటి అరుదైన ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండగా, సదరు కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఘాటుగా విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్టర్ ఇచ్చే మామూళ్లకు ఆశ పడే జిల్లా అధికారులు ఈ విషయంపై స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తోంది. గుడ్లు, పాలతో పాటు పోషకాలు ఉన్న ఆహారాన్ని ఇస్తోంది. గుడ్డు నుంచి పోషకాలు బాగా అందాలంటే దాని బరువు 44 గ్రాముల నుంచి 50 గ్రాముల బరువు ఉండాలని సూచించింది. ఒక ట్రేలో ఉన్న గుడ్ల బరువు దాదాపు కిలోన్నర ఉండాలి. కానీ కాంట్రాక్టర్లు 30 గ్రాముల కన్నా తక్కువ బరు వున్న, కుళ్లిన గుడ్లను కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. గుడ్లు ఇవ్వకుండానే కాంట్రాక్టర్ థంబ్ వేయించుకుంటోన్నారని, ఆ తర్వాత కాంట్రాక్టర్, అంగన్వాడీ టీచర్లు డబ్బులు పంచుకుంటోన్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**బాలింతలకు పౌష్టికాహారం... బాలురకు సంరక్షణ అంటే ఇదేనా....?**

**తల్లీ బిడ్డల ఆరోగ్యాలతో చెలగాటమాడుతోన్న అధికారులు.**

అంగన్వాడీ కేంద్రాలలో సరైన పర్యవేక్షణ సంబంధిత సూపర్ వైజర్లు అరకొరగా కనిపించడంతో పాటు నిబంధనలను పాటించకుండా ఆయాలతోనే అంగన్ వాడి సెంటర్లను నిర్వహించడం, నిర్దిష్టమైన పట్టికలో ఉండవలసిన నిబంధన ప్రకారం పౌష్టికాహారం అందించకపోవడం బలమైన కారణాలు కనిపించినప్పటికీ సంబంధిత సూపర్వైజర్ నుండి ఏసీడీపీఓ, సిడిపిఓలు నిర్లక్ష్యంగా చెలామణి కావడంతో సంబంధిత కేంద్రాల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

**సమయానికి రారు... నిబంధనలు పాటించరు...**

మండల కేంద్రంలో ఉన్న అన్ని సెంటర్లలో ఎక్కువ శాతం ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడం ఆయా ప్రాంతాలకు సంబంధిత ఏ ఒక్క అధికారి కూడా పర్యవేక్షణ లేకుండానే ఏదో ఒక సెంటర్లో కూర్చొని రికార్డులు పరిశీలన, తనిఖీ చేసినట్లు వారు వ్యవహరించడం, దానిని అలుసుగా తీసుకొని కేంద్రాల్లో పని చేసే నిర్వాహకులు, ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌష్టికాహారాన్ని అందించకపోవడం, కేంద్రాల్లో హాజరైన విద్యార్థులు, హాజరు కాని విద్యార్థులు అందరికీ కలిపి ఫీడింగ్ ఇచ్చినట్లు రికార్డు నమోదు చేస్తున్నప్పటికీ ఏ ఒక్క సెంటర్లో కూడా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కోడి గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ ఎవరు... దానికి వత్తాసు పలికే అధికారులు ఎవరనేది ప్రశ్నార్థకం. బాలింతలు, పిల్లలకు బలమైన పౌష్టికాహారం తినిపించడానికి సెంటర్లో ఇచ్చిన కోడిగుడ్లను ఉడికించి తినేలోపు దాని లోపల రక్తపు ముద్దలు, పిండం తయారై కళ్లకు కనిపిస్తున్నాయంటే వారు సరఫరా చేస్తున్న దానిలో కోడుగుడ్లు నాణ్యత ఎంత దారుణంగా ఉన్నాయనేది ఇట్టే అర్థమవుతుంది.



**ప్రాణానికి ముప్పొస్తే బాధ్యులు ఎవరు...?**

ప్రభుత్వం తరపున ఏదో బలమైన పౌష్టికాహారం అందిస్తోందని నిరుపేదలు ఆరాట పడి అంగన్వాడీ సెంటర్ల వైపు ఉరుకులు పరుగులు పెడితే... నాసిరకం అహారమందించి చేతులు దులుపుకుంటున్నారు. ఇలాంటి కుళ్లిన, నాసిరకంతో పాటు ఇప్పుడు ఏకంగా పిండం తయారవుతున్నట్లు... ఎదుగుదల చెందుతున్న కోడి గుడ్లను సరఫరా చేస్తే గర్భిణీ, బాలింతలు, పసి పిల్లల పరిస్థితి ఏమై పోవాలా... వారి జీవితాలతో చెలగాటం ఆడినట్లే అవుతోంది కదా అని ఆయా నిరుపేద కుటుంబాలు గుండెలవిసెలా రోధిస్తున్నారు.

**ఇంత జరుగుతున్నా... కలెక్టర్ స్పందించరా...!?**

కుళ్లిన, నాసిరకంతో పాటు ఇప్పుడు ఏకంగా పిండం తయారవుతున్నట్లు... ఎదుగుదల చెందుతున్న కోడి గుడ్లను సరఫరా చేస్తున్నారని రోజు ఏదో ఒక పత్రికలో లేదా సోషల్ మీడియాల ద్వారా వైరల్ అవుతున్నా... జిల్లా బాస్ అయిన కలెక్టర్ స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు ముక్త కంఠంతో వేడుకుంటున్నారు. తమ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని పిల్లల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మచ్చుకు కొన్ని ఘటనలు..**

అశ్వాపురంలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాలతో పాటు పక్కనున్న మణుగూరు మండలంలోని కొన్ని కేంద్రాలకు కుళ్లిన కోడి గుడ్లను పంపిణీ చేసిన విషయం బయటికి రాకుండా అడ్డుకొని మేనేజ్ చేశారని తెలుస్తోంది. ఈ నెల 25న అశ్వాపురం మండలంలోని ఓ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు కుళ్లిపోయిన గుడ్లతో పాటు పిండం వృద్ధి చెందుతున్న గుడ్లను సైతం పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీ కోసం వెళ్లిన జిల్లా సంక్షేమాధికారి కుళ్లిన కోడి గుడ్లపై ఆరా తీశారు. ఇటీవలే మండల కేంద్రంలోని అంగన్వాడీ గుడ్లను పొందిన ఒకరు ఇంట్లో ఉడకబెట్టగా.. దుర్వాసన రావడంతో వాటిని పారవేశారు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇలా తక్కువ పరిమాణం ఉన్న, కుళ్లిన గుడ్లను పంపిణీ చేయడంపై విమర్శలు రావడంతో ఇది కాస్తా నెట్టింట... సోషల్ మీడియాలో పుకార్లు షికార్లు కొడుతున్నాయి. మల్లెల మడుగులో సెంటర్ - 2లో జరిగిన సంఘటన. అశ్వాపురంలో మొత్తం 25 కేంద్రాలు ఉండగా, మిట్టగూడెం సెక్టార్లో 24, మొత్తం మండల పరిధిలో 74 సెంటర్లు ఉన్నాయి.

# కేటు డూప్లికేటు

మొదటి పేజీ తరువాయి




ఒక్క కూలర్ మోటారు పది రోజుల్లోనే మూడుసార్లు మార్చారని ఆ కూలర్ మోటర్ ధర రూ 800 మాత్రమే కానీ నా దగ్గర తీసుకుంది రూ 2000 లు అది కూడా సక్ర మంగా పనిచేయకుండా పది రోజుల్లోనే మూడు మోటర్లు మార్చారని మూడోసారి వెళ్ళినప్పుడు మీ మెకానిక్ ని తీసుకుని రమ్మని నాకు తిరిగి డబ్బులు చెల్లించకుండా దబాయిస్తున్నాడని ఆ వ్యక్తి ఆరోపిస్తూ తన బాధని వ్యక్తం చేశారు. ఎవరికి చెప్పుకోవాలో ఎక్కడ చెప్పుకోవాలో కూడా తెలియని అమాయక గిరిజనులు వేల రూపాయలు నష్టపోతున్నారని మండల ప్రజలు తమ వాదనలను వినిపిస్తున్నారు. గంట గంటకు మనిషి మనిషికి రేటు మారుస్తున్నారని అందినంత దోచుకుంటున్నారని మండల ప్రజలు ఆ ఎలక్ట్రిషన్ షాప్ యాజమాని పై మండిపడుతున్నారు. ఎంతకాలం మోసపోతూ ఉండాలని అధికార యంత్రాంగం ఎందుకు దృష్టి సారించడం లేదని వారి ఆగడాలను ఆపేది ఎవరని మండల ప్రజలు అధికార యంత్రాంగాని ప్రశ్నిస్తున్నారు. జీరో దందా చేస్తూ అటు ప్రభుత్వాన్ని మోసగిస్తున్నాడని ఇటు ప్రజలను ఇబ్బందికరంగా మారాడని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. ఒక్క రోజే ఒక వస్తువుని ఒకే వ్యక్తికి వేరువేరు ధరలతో విక్రయిస్తున్నాడని అది గమనించిన బాధితుడు జీఎస్టీ బిల్లు అడిగితే బిల్లు ఇవ్వకుండా రెండోసారి తీసుకున్న వస్తువుపై కొంత ధరను తగ్గించి రసీదు పై కనీసం తేదీ వెయ్యకుండానే ఇవ్వడం జరిగిందని బాధితుడు ఆరోపించారు. ఇంకెన్నాళ్లు మోసపోవాలని వీరిని అరికట్టే వారే లేరా ఎవరికి ఫిర్యాదు చేయాలి ఎక్కడ ఫిర్యాదు చేయాలి తెలియని పరిస్థితిలో ఉన్నామని బాధితులు తమ బాధలను వినిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టి సారించి నాణ్యత రహిత వస్తువులను అమ్ముతున్న ప్రజలను మోసగిస్తున్న ఆ ఎలక్ట్రికల్ షాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు మోసపోకుండా చూడవలసిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని మండల ప్రజలు అంటున్నారు.

# గోదావరి పూర్తిస్థాయిలో తగ్గే వరకు వరద బాధితులను పునరావాస కేంద్రాలలోనే ఉంచాలి



మొదటి పేజీ తరువాయి

ఆదివారం భద్రాచలం పట్టణంలో వరద ముంపుకు గురైన కొత్త కాలనీ, తోపాటు విస్తా కాంప్లెక్స్ స్లూయిస్ పాయింట్ నుండి గోదావరిలోకి వరద నీరు పోయే మార్గాన్ని ఆయన పరిశీలించారు. అలాగే కొత్త కాలనీ దగ్గర ఉన్న బురద నీటిని గోదావరిలోకి వదిలే ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు క్రమంగా తగ్గుతూ వస్తుందని, కానీ వరద అనేది ఎప్పుడు వస్తుందో తగ్గుతుందో చెప్పలేమని, వరద పూర్తిస్థాయిలో తగ్గేవరకు సిద్ధఖ్యసి అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి వరదల పరిస్థితులను తెలియచేయాలని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యము వీడనాడి అప్రమత్తంగా ఉండి స్లూయిస్ పాయింట్ దగ్గర హెవీ మోటార్ల ద్వారా వరద నీటిని గోదావరిలోకి పంపించాలని 24 గంటలు గోదావరి వరద ప్రవాహాన్ని కనిపెడుతూ ఉండాలని పిఓ ఆదేశించారు. వరద తగ్గు ముఖం పడుతుందని ప్రజలు గోదావరి కరకట్ట వైపు కొందరు సెల్ఫీలు ఫోటోలు దిగడానికి సరదా కొరకు గోదావరి పరిసరాలకు వస్తుంటారని ఎవరిని కూడా గోదావరి వైపు రానివ్వకుండ పోలీసులు నిఘా ఏర్పాటు చేసి నివారించాలని తెలిపారు. సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని అత్యుత్సాహం ప్రదర్శించి ప్రమాదాల బారిన పడకూడదని జిల్లా యంత్రాంగం ఆదేశాలు పాటించి ప్రజలు ఎవరు గోదావరి కరకట్ట వైపు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గోదావరి వరద ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది పూర్తిస్థాయిలో వరదలు తగ్గేవరకు వారికి అప్పగించిన బాధ్యతలు జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. నన్నపనేని మోహన్ పాఠశాలలో ఉంటున్న వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించామని, గోదావరి పూర్తిస్థాయిలో తగ్గిన తర్వాత కాలనీ లోని పరిసరాలను శుభ్రం చేసిన తర్వాతనే ప్రజలు వారి వారి ఇండ్లలోకి వెళ్లే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు నాణ్యమైన ఆహారాన్ని అన్ని వసతులను సక్రమంగా సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ అంకిత్, సి డబ్ల్యూ సి డి ఈ మస్తాన్రావు, ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరద లోనష్టపోయిన కుటుంబాలకు రూ 20వేలు నష్టపరిహారం ఇవ్వాలి





### వరద బాధితుల పిల్లలకు పాలు రొట్టి అందించాలి...

### పునరావాస కేంద్రాల గదులలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి

### వరద బాధితుల పునరావాస కేంద్రాలను సందర్శించిన సిపిఎం బృందం

**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)-** భద్రాచలం పట్టణం నన్నపనేని మోహన్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన వరద బాధితుల పునరావాస కేంద్రాన్ని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ బృందం సందర్శించి బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు బాధితులకు సక్రమంగా అందుతున్నాయో లేదో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలోని వసతులు, భోజనాలు, ఏర్పాట్లును వారు పరిశీలించారు. అనంతరం, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ ప్రతియేటా ప్రజలకు కాలనీవాసులకు వరద ముంపు తిప్పలు తప్పడం లేదని అన్నారు. భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కరకట్ట స్లూయిజ్‌ల లీకులతో వర్షపు నీరు బ్యాక్ వాటర్‌తో పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీ, ఎఎంసి కాలనీలు ముంపుకు గురైనాయని అన్నారు. పట్టణంలోకి చుక్క నీరు రానివ్వం అని ప్రకటించిన మంత్రి తుమ్మలకు నీట మునిగిన రెండు కాలనీలు కనిపించలేదా? అని ప్రశ్నించారు. అశోక్ నగర్ కొత్త కాలనీ స్లూయిజ్ వద్ద ఏర్పాటు చేసిన 50 హెచ్‌పి మోటార్లు రెండు పనిచేయడం లేదని ఇప్పటివరకు అవి మరమ్మత్తులకు నోచుకోలేదని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ భూభాగం అనే పేరుతో కరకట్ట లాకులు లీక్ అవుతున్న అధికారులు పట్టించుకోకపోవడం సరైనది కాదని వారు పేర్కొన్నారు. పునరావస కేంద్రంలో గదులలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, పిల్లలకు పాలు, రొట్టె అందించాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, సంద్ర భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూల్చి వేయనున్న కూలింగ్ టవర్లు ఇవే

### కూలింగ్ టవర్ల కూల్చివేతకు ముహూర్తం ఖరారు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పాల్వంచలో మూసి వేసిన కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) పాత ప్లాంట్ కూల్చి వేతల్లో భాగంగా కీలకమైన కూలింగ్ టవర్ల కూల్చివేతకు ముహూర్తం ఖరారైంది. సుమారు 600 మీటర్ల ఎత్తులో ఉండే ఈ కూలిం గ్ టవర్లను కూల్చివేయాలంటే జిల్లా కలెక్టర్ ,పర్యావరణ శాఖ అధి కారుల అనుమతి అవసరం. కేటీపీఎస్ కూల్చివేత పనులు దక్కిం చుకున్న ముంబైకి చెందిన హెచ్ ఆర్ కంపెనీ యాజమాన్యం 95 శాతం కూల్చివేత పనులు పూర్తి చేయగా మిగిలి ఉన్న కూలింగ్ టవర్ల కూల్చివేతకు రెండు నెలల క్రితమే అనుమతి కోరింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 31వ తేదీన కూలింగ్ టవర్లను కూల్చివేయాల ని టైం ఫిక్స్ చేశారు. ఒకేరోజు 8 కూలింగ్ టవర్లను కూల్చివేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ విషయాన్ని కర్మాగార ఎస్ ఈ కిరణ్ కుమార్ ధ్రువీకరించారు.

# భక్తిశ్రద్ధలతో బోనమెత్తిన మహిళలు



### అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

### గ్రామం అంతటా ఆధ్యాత్మిక శోభ

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆదివారం నాడు హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆషాడ బోనాల ఉత్సవాలను మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని మహిళలు ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు చేపట్టి ఇంటిలోని ఆడపడుచులు, యువతీ యువకులు, చిన్నా పెద్ద తేడా లేకుండా గ్రామ ప్రధాన వీధుల్లో గుండా డప్పు చప్పులతో, భాజా భజంత్రీలు, శివశక్తుల విన్యాసాలతో అంకమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని బోనలను సమర్పించారు. బోనం ఎత్తిన మహిళలకు అంకమ్మ తల్లి ఆలయ కమిటీ శివశక్తుల విన్యాసాలు, డప్పులు, సన్నాయిలతో



ఊరేగింపుగా అంకమ్మ తల్లి దేవాలయానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రజలు పాడి పంటలతో చల్లగా ఉండాలని మొక్కుబడులు ఇచ్చారు. ప్రజలకు వర్షాకాలంలో ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా, పిల్లాపాపలతో చల్లగా ఉండాలని వేడుకొన్నారు. శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రామం ఆధ్యాత్మిక శోభ నెలకొనడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది . అమ్మవారికి బోనాలను సమర్పించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ కమిటీ అధ్యక్షులు పానుగంటి రాఘవులు, కమిటీ సభ్యులు అన్ని రకాల వసతులు ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారిని దర్శించుకున్నారు.



# యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించండి

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ విభాగ ఎన్నికల నోటిఫికేషన్ ను జాతీయ కాంగ్రెస్ విడుదల చేసిం.ది ఈ సందర్భంగా ఎర్రగుంట గ్రామానికి చెందిన యువజన నాయకులు వేముల నరేష్ మండల అధ్యక్షుడిగా నామినేషన్ను ఆన్లైన్లో దాఖలు చేశారు. ఈ సందర్భంగా వేముల నరేష్ మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులుగా గెలిపిస్తే పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు సోషల్ మీడియా వేదికగా ఎంతో కృషి చేయడం జరిగిందని, గత ప్రభుత్వ వైఫల్యాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజల ముందు ఉంచడం జరిగిందన్నారు. జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్లో అభ్యర్థుల గెలుపు కొరకు ప్రచారం చేసి పలు గ్రామాల్లో అత్యధిక మెజార్టీ కొరకు పనిచేయడం జరిగిందన్నారు. నిరంతరం పార్టీ యొక్క గెలుపు , శ్రేయస్సు కొరకు పనిచేసే వ్యక్తి మండల అధ్యక్షుడు అయితే అన్నివేళలా అందుబాటులో ఉంటాడన్నారు.మండల యువజన అధ్యక్షులుగా గెలుపు కొరకు మండలంలోని నాయకులు, యువజన కాంగ్రెస్ మిత్రులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. యువజన కాంగ్రెస్ మిత్రులు ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగేయ్ ఆన్లైన్ ఓటింగ్ లో మెంబర్షిప్ తీసుకొని నా గెలుపుకు సహకరించాలని కోరారు.

సొంత వ్యయంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు:- అధికంగా కురుస్తున్న వర్షాల వల్ల మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలోని ప్రధాన సెంటర్లో రోడ్డు ఇరువైపులా మట్టి పేరుకుపోయి వాహనదారులు, పాదాచారులకుఇబ్బందులు కలగడంతో ఈ సమస్యను జాతీయ రహదారి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తూతూ మంత్రంగా పనులు చేయడంతో మళ్ళీ పాత పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను కాంగ్రెస్ యువజన నాయకుడు వేముల నరేష్ తన సొంత ఖర్చులతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి రోడ్డు ఇరువైపులా శుభ్రం చేపించారు. ఎన్నో నెలల సమస్యను పరిష్కరించిన వేముల నరేష్ ను వాహనదారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల వ్యాప్తంగా జడ్పిటిసి పైడి సేవలు అమోఘం..







### జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సేవలు దమ్మపేట మండలంలో అమోఘమని జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లావ్యాప్తంగా ఉన్నా జడ్పీటీసీలకు చివరి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావుకు సన్మానం చేసి దమ్మపేట మండలం వ్యాప్తంగా వారు చేసిన సేవలను జడ్పీ చైర్మన్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సేవలు అమోఘమని, మండల వ్యాప్తంగా ప్రతి వ్యక్తితో సత్సబంధాలు కలిగిన వ్యక్తి జెడ్పిటిసి పైడి అనీ, మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఆయన చేసిన అభివృద్ధిని ఆయన గుర్తు చేశారు. జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కేవలం ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా కుటుంబ సభ్యుడిగా ప్రతి ఒక్కరికి జెడ్పిటిసిగా సేవలందించారని గుర్తు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉత్తమ జడ్పిటిసిలో పైడి వెంకటేశ్వరరావు ఒకరని, కల్మషం లేని వారిని, ప్రతి వ్యక్తికి ప్రతి గ్రామానికి సేవ చేసిన వారిని అన్నారు. ఆయన తన జడ్పిటిసి పదవీకాలంలో చివరి సర్వసభ్య సమావేశంలో పాల్గొనడం బాధాకర విషయం అయినాసరే జడ్పిటిసి పదవికి తగిన న్యాయం చేశారని తెలిపారు.

# ఘనంగా బోనాల పండుగ ఉత్సవం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-** దమ్మపేట మండలం అంకంపాలెం పంచాయతి యర్రగుంపు గ్రామంలో బోనాల పండుగ ఉత్సవం గ్రామ పెద్దలు తాటి రాము, తాటి రామచంద్రరావు, వాడే భద్రం ఆధ్వర్యంలోని నిర్వహించటం జరిగింది. మహిళలు బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి, ఈ సంవత్సరం వరుణుడు కరుణించి వర్షాలు మంచిగా పడాలని పాడి పంటలతో గ్రామ రైతులు అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాటి బాబురావు, తాటి వెంకటేష్, పద్దం వెంకటేష్, చిన్న రాజు, వెంకటేష్ తాటి రాములమ్మ, సుశీల, కుమారి, లక్ష్మీ చంద్రమ్మ,జయ,సీతామహాలక్ష్మి, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# బాధ్యతతో పని చేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం



**ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు సమిష్టిగా కృషిచేయాలి**

**జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)** – అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వ సేవలపట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పిచైర్ పర్సన్ కె చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా కృషిచేయాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖా, మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల పారిశుద్ధ్య విభాగాలు, అటవీశాఖలు కీలకమైనవని ఈ శాఖలు ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీటి అవసరాలు తీరతాయనే విషయాన్ని పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసికెళ్ళానని, ఈ విషయంలో వెనక్కుతగ్గేది లేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, పోడు భూముల విషయంలో అటవీశాఖ సంయమనం పాటించాల్సి ఉందన్నారు. మున్సిపల్, జిపి శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కూనంనేని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ డిఎఫ్ సీ ఇన్సూరెన్స్‌ను సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరూ చేయించుకోవాలి

**ఏఐటియుసి,ఐఎఫ్ టుయు జిల్లా నాయకులు**



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** : ఇల్లందు సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టుకార్మికులకు గత మూడు రోజులుగా ఇల్లందులో హెచ్ డిఎఫ్ సీ బ్యాంక్ అధికారులు కాంట్రాక్టు కార్మికుల డిపార్ట్మెంట్ వద్ద ఇన్సూరెన్స్ చేయించి బ్యాంకు పుస్తకాలు ఇస్తున్నారని ఈ సందర్భంగా ఆదివారం జెకె సివిల్ విభాగంలో కాంట్రాక్టు కార్మికులతో బ్యాంక్ అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు షేక్ యాకుబ్ షావలి, బంధం నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టర్, వారి పరిధిలో పనిచేసే కార్మికుల హెచ్డిఎఫ్సి ఎకౌంటు డీటెయిల్స్ ఇస్తే వారి యొక్క జీతం హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకులో వేయడం ద్వారా వారి జీతంకు ఈఇన్సూరెన్స్ లింకుకు అనుసంధానం చేస్తారని కార్మికులందరూ గైర్హాజర్ హాజరు కాకుండా జీతం మినిమం రూ 8వేలు పడే విధంగా చూసుకోవాలని కార్మికులను కోరారు. ఇల్లందు పరిధిలో ఉన్న కోయగూడెం ఓసి, హైటెక్ కాలనీ ఓబి, లలో పనిచేసే వోల్వో డ్రైవర్లు, హెల్పర్లు, బ్లాస్టింగ్, కార్మికులతోపాటు కన్వీనియన్స్ డ్రైవర్లు అందరూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హెచ్డిఎఫ్సి బ్యాంకు మేనేజర్, ఎండి రహీం పాషా, శాలరీ మేనేజర్, పి,లక్ష్మీ నారాయణ, ఎం రవి, శాలరీ ఏరియా హెడ్ మాట్లాడుతూ ఈ ఇన్సూరెన్స్ యాక్సిడెంట్, పాముకాటు, పిడుగు, పాటు, ద్వారా కూడా వర్తిస్తుందన్నారు. ఎకౌంటు ఓపెన్ చేసినందుకు రూ 20 లక్షల ఇన్సూరెన్స్, ఏటీఎం కార్డు, ప్రతి, మూడు నెలలో ఒకటి రెండు సార్లు సైపింగ్ చేస్తే రూ 10 లక్షలు ఇన్సూరెన్స్ కవర్ కవరేజ్ ఉంటుందన్నారు. కార్మికుడు మరణిస్తే వారి పిల్లల చదువు నిమిత్తం రూ 4, లక్షల ఇన్సూరెన్స్ మొత్తం రూ 34 లక్షలు, కేవలం జీతం మీదనే ఇన్సూరెన్స్ చేయటం జరిగిందన్నారు. హాస్పటల్లో ఉండి వైద్యం పొందితే రోజుకు వెయ్యి రూపాయలు చెల్లిస్తారన్నారు. దీనికి జీరో బ్యాలెన్స్ ద్వారానే పాస్‌బుక్ ఇస్తారని ఒక నెల జీతం బ్యాంకులో పడితే ఇన్సూరెన్స్ లింకు యాడ్ అవుతుందన్నారు. యూనియన్ నాయకులు కార్మికులు ఈ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన సింగరేణి చైర్మన్ బలరాం కు ఇల్లందు జిఎం ఆనంద్ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెక్యూరిటీ విభాగం నుండి, రత్నాకర్, సాంబశివరావు వీరిద్దరూ కార్మికులందరి డీటెయిల్స్ చూసుకోవడం అధికారులకు ఇవ్వడం దగ్గరుండి వారు ఈపనినీ ఎంత టైం అయినా పని పూర్తి చేసిన వెంటనే వెళ్తున్నారని వీరికి కూడా అభినందనలు తెలియజేశారు.

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సై స్వప్న

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని వెంకటయ్య తాండ గ్రామంలో లంబాడీల సాంప్రదాయ ఉత్సవం తీజ్ వేడుకలు గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎస్సై జి స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గిరిజన యువతులు జరుపుకునే తీజ్ సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు మంచి స్ఫూర్తిదాయకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మాజీ



సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, గ్రామస్తులు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక కౌడిపీరీల మొహర్రం

**పాత పాల్వంచలో కౌడిపీరీలను దర్శించుకున్న కొత్వాల**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– మతసామరస్యానికి, కులమతాలకతీతంగా చేసుకునేవే ముస్లింల కౌడిపీరీల మొహర్రం అని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచలో నిర్వహిస్తున్న కౌడిపీరీల మండపాన్నికొత్వాల సందర్శించారు. ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అన్నీ మతాలు, కులాలు ఒక్కటే అని, హిందూ, ముస్లిం, క్రైస్తవులు భాయి భాయి లు అంటూ ముస్లింల పీరీల మహోత్సవం జరుపుతారన్నారు. గ్రామస్థులు అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ముస్లిం సోదరులు పీరీల మహోత్సవాలు జరుపుతున్నారని కొత్వాల



అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బరిపటి వాసుదేవరావు, వజ్జల రాము, ముస్లిం నాయకులూ ఖాజామియా, బాబూమియా, అజమత్ అలీ, యాకుబ్ అలీ, యాకుబ్ మియా, బాషు, బషీర్, జాకిర్, రహమత్ అలీ, యాసిన్, నజీర్ పాషా, షాహిద్, హైదర్ అలీ, సోను, సతీష్, నాని, రషీద్, సమీర్, చోటు, ఖాసీం అలీ, హుస్సేన్, షకీల్, సాయి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం

**భిన్నత్వంలో ఏకత్వం చాటేవే పండుగలు**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** పూర్వికులనుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం పట్టణపరిధిలోని బూదిదగడ్డ ఏరియా మహంకాళి దేవాలయంలో జగురుతున్న ఆషాఢమాసం బోనాలజాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఆలయంలో జరిగిన చండీ హొమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు కూనంనేనిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మద్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు పలనాటి ప్రశాంత్, గొనె సురేష్, ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని వృద్ధురాలికి గాయాలు..





కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)– ఆదివారం మధ్యాహ్నం సమయంలో రోడ్డు దాటుతూ ఉండగా ఆటో ఢీకొని వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకెళ్తే లక్ష్మీదేవి పల్లి మండలం, హేమచంద్రపురం గ్రామానికి చెందిన కోరం పుల్లమ్మ(80) రైతు బజార్ సమీపంలో రోడ్డు దాటుతున్న క్రమంలో పాల్వంచ నుండి కొత్తగూడెం వస్తున్న టిఎస్ యుఎ 0462 ఆటో ఢీకొని తీవ్ర గాయాలు అవడంతో ఆటో డ్రైవర్ మాలోత్ మాంజ్య క్షతగాత్రురాలిని హుటాహుటిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకొని వెళ్లడం జరిగిందని స్థానికులు తెలిపారు. వృద్ధురాలు కొత్తగూడెం టూ టౌన్ కానిస్టేబుల్ కోరం బుచ్చి రాములు తల్లి అని తెలిపారు. ప్రస్తుతం వృద్ధురాలి పరిస్థితి నిలకడగా ఉందని బలమైన గాయాలు ఎటువంటివి లేవంటూ వైద్యులు తెలిపారు.

# ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడిలో మృతి చెందిన అల్లూరి విష్ణు

**మృతదేహానికి నివాళిఅర్పించిన సిపిఐ నాయకులు**

**విష్ణు మృతికి కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణు మృతి భాదకరం**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఇంటర్ విద్యార్థుల మూకముడి దాడిలో మృతి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లూరి విష్ణు మృతదేహాన్నికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం ఆదివారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని అడిగి వివరాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. విష్ణు మృతికి కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని పోలీసు అధికారులను కోరారు. ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణు మృతి భాదకరంని, కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్ రావు, దార శ్రీనివాస్, వైఎస్ గిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్మా అజిత్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల సృజన, ప్రారిపర్తి రాజు, ఎస్ కే లాల్ పాషా, జిలానీ, అశోక్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**– బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక ఎన్నికలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, మధిర పర్యటన లో భాగంగా వివిధ కార్యక్రమలలో పాల్గొనడానికి వచ్చిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోడీ 112 వ ఎపిసోడ్, (లైవ్) మాన్ కి బాత్, కార్యక్రమన్నిబిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి విక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలునిచ్చారు. అనంతరం ఇటీవల అనారోగ్యం తో అకాల మరణం చెందిన బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాసిన నాగభూషణం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా అస్వస్థకు గురై విశ్రాంతి పొందుతున్న మున్సిపాలిటీ 22 వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు,పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి మాజీ నిర్వహకులు సహకరించాలి....

**- దేవాలయ నిర్మాణం నుండి లెక్కలు చూపాలి...లెక్కలు చూపించాల్సిన బాధ్యత మాజీ సర్పంచిదే..**

**- పెద్దమ్మ తల్లి గుడి లెక్కలు చూపేందుకు స్వచ్ఛందంగా మాజీ సర్పంచ్ ముందుకు రావాలి...**

**- ప్రస్తుత గుడి దేవాలయ కమిటీ సభ్యుల పిలుపు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి జూలై28)మండల కేంద్రంలోని పురాతనమైన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం చేసిన నిర్వాహకులు అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సహకరించి లెక్కలు చూపించాలని ప్రస్తుత దేవాలయ చైర్మన్ తురక నారాయణ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దమ్మ తల్లి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేవాలయాన్ని ఇన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన కారేపల్లి మాజీ సర్పంచ్,ఆమె భర్త గుడి నిర్మాణం బాపతు వసూలు చేసిన లెక్కలతోపాటు గత ఆరు సంవత్సరాల నుండి గుడికి వచ్చిన ఆదాయ వేయాలను,అమ్మవారికి వచ్చిన పట్టు వస్త్రాలు,నగలను ప్రస్తుత కమిటీకి అప్పగించాలని కోరారు. 100 సంవత్సరాల పైగా కారేపల్లి గ్రామ నడిబొడ్డులో గల శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని గ్రామస్తులు దాతల సహకారంతో గత మాజీ సర్పంచ్ నిర్మించడం హర్షించదగ్గ విషయమే గాని దానికి సంబంధించిన లెక్కలు చూపించడానికి కూడా ముందుకు వచ్చి లెక్కలు చూపించి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించాలని సూచించారు. కారేపల్లిలోని అన్ని వర్గాల ప్రజల సూచనలతోనే నూతనంగా దేవాలయ అభివృద్ధికి కమిటీ వేయడం జరిగిందని,అలాంటి కమిటీని గౌరవించాల్సిన బాధ్యత మాజీ సర్పంచ్ దంపతులపై ఉందన్నారు. దినదిన ప్రవర్తమానం చెందుతున్న పెద్దమ్మ తల్లి దేవాలయం విషయంలో ఎలాంటి పంతాలకు పోకుండా గ్రామ పెద్దల సమక్షంలో లెక్కలు అప్పగించేందుకు ముందుకు రావాలని మాజీ సర్పంచ్ దంపతులను వేడుకున్నారు. దేవాలయంలో స్నేహపూర్వకంగా కూర్చొని చర్చించటానికి మాజీ సర్పంచ్ దంపతులు వస్తే అందరం హర్షిస్తామన్నారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు లేవని మంచి మనసుతో మాజీ నిర్వాహకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఉపాధ్యక్షులు తురక రాంబాబు,కోశాధికారి పేర్ని వెంకటేశ్వర్లు,తురక రవి, కోటేశ్వరరావు,పాసిని నాగేశ్వరరావు,రావూరి యాకయ్య, నాగరాజు,సురపురెడ్డి శ్రీనివా సరెడ్డి, మైపా నరసింహ,చింతల సంపత్,చింతల కృష్ణ, తురక రవి పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ - రైతు పొలంబాట

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్: –** విద్యుత్ శాఖ – పొలంబాట కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. సుమారుగా 30 మంది రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యుత్ శాఖ – పొలం బాట ముఖ్య ఉద్దేశాన్ని ఎస్సీ సురేందర్ వివరిస్తూ, వంగిన స్తంభాలను సరి చేయడం, విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం, కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం మొదలగునవి చేస్తామని, అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, మరియు రైతులు భద్రత సూత్రాలను మరియువిద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతు, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల స్థానిక మాజీ సర్పంచి, ఎంపీటీసీ, స్థానిక పత్రిక విలేకరులు, ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ




యొక్క సమస్యలను అధికారుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎ. సురేందర్ గారు, డివిజనల్ ఇంజనీరు, టెక్నికల్ , వి. బాబురావు, ఏడిఈ ముదిగొండ బి. బీంసింగ్, స్థానిక ఏఈ,యం. శ్రీనివాస్ విద్యుత్ శాఖ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# వైరాకార్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో గార్లవొడ్డులో పూజలు



**వైరా. సూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కార్ ట్రావెల్స్ టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో గార్లఒడ్డు శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా వైరా పట్టణం నుండి టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్లతో గార్లొడ్డు దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనియన్ ఆధ్వర్యంలో గార్ల వడ్డు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు యూనియన్ సభ్యులందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రేచర్ల రామారావు యూనియన్ కమిటీ సభ్యులు, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.

# ఆరు సంవత్సరాలుగా అడవి మల్లెలకు సేవలు

## పంచాయతీ కార్యదర్శి నరసింహారావు కు ఘనమైన వీడ్కోలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:** అడవి మల్లెల గ్రామపంచాయతీ కార్యదర్శి ఎముకపాటి నరసింహారావుకు సన్మానం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా ఆరు సంవత్సరాల పాటు సేవలు అందించాడు. అడవి మల్లెల రాజకీయ నాయకులు, గ్రామస్తులు రైతు వేదిక నందు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి నరసింహారావు దంపతులకు కప్పి సన్మానించారు. గత ఆరు సంవత్సరాలుగా గ్రామంలోని ప్రజలతో మమేకమై మెలిగారు. అడవి మల్లెల గ్రామ అభివృద్ధిలో తన వంతు బాధ్యత నిర్వర్తించారు. తన కర్తవ్య నిర్వహణలో బాధ్యతగా మెలిగి ఎవరి ఒత్తిడికి లోను కాకుండా గ్రామ అభివృద్ధికి తన వంతు పాత్ర పోషించి సౌమ్యుడుగా, మృదుస్వభావిగా, అజాతశత్రువుగా పెనుబల్లి మండల ప్రజల మన్ననలు పొందారని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రమ్మ తల్లికి భువన ఎత్తిన మహిళా భక్తులు

## కారేపల్లి క్రాస్ రోడ్లో ఘనంగా ఎర్రమ్మ తల్లి బోనాలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి జూలై28)మండల పరిధిలో గల కారేపల్లి క్రాస్ రోడ్డులో ఆదివారం బోనాల పండుగ వేడుకను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఇంటి వద్ద వివిధ రకాల నైవేద్యాలు తయారు చేశారు. డప్పు వాయిద్యాల నడుమ కుటుంబ సమేతంగా సంప్రదాయ దుస్తులను ధరించి బోనాలు ఎత్తుకొని గ్రామ నడిబొడ్డులో గల ఎర్రమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు సిద్ధంశెట్టి చిన్న నాగయ్య(ట్రాక్టర్ మెకానిక్)ఎర్రమ్మ తల్లి దేవాలయానికి మైకుసెట్ ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# శేషు కుమార్ స్మారక అవార్డు అందుకున్న వెంకటరమణ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్** విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రెవెన్యూ,గృహనిర్మాణ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సూరపనేని శేషు కుమార్ స్మారక ఉత్తమ ఉపాధ్యా యుల అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విధ్యానికేతన్ స్కూల్ లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న కామల్ల వెంకటరమణకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగిస్తూ వారి ఉన్నతికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దార శేఖర్, ప్రిన్సిపాల్ దార సోనియా దేని యల్,ఉషారాణి,ఉషశ్రీ,స్వాతి,శిజా డాన్,సరిత,నాగలక్ష్మి,హసీనా పాల్గొన్నారు.

# గుండెపోటుతో అంగన్వాడీ ఆయా మృతి



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జులై28):** మండల పరిధి వెన్నవల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా బొల్లేపోగు దయమ్మ,(వయస్సు52) గుండెపోటుతో శనివారం రాత్రి మరణించారు. ఆమె మరణం పట్ల అంగన్వాడి సిడిపిఓ ,సూపర్వైజర్లు, టీచర్లు, గ్రామస్తులు బంధుమిత్రులు ఆదివారం ఆమె భౌతికదేహమును సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు .

# వంగవీడు లో ఘనంగా బోనాల సంబరాలు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఆషాఢ బోనాల పండగ అంటే గ్రామదేవత అమ్మవారిని పూజించే పండుగ. భోజనం ప్రకృతి. బోనం వికృతి. బోనం అంటే భోజన ం. దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారు. చిన్నముంతలో పానకం పోస్తారు. దానిపై దివ్వె పెట్టి బోనంపై జ్యోతిని వెలిగించి జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఈ బోనాల పండుగ పురస్కరించుకొనిమండల పరిధిలో ని వంగవీడు గ్రామంలో గంగమ్మ దేవాలయంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో బోనాలు జాతరను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ పెద్దలు, మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లతోపోతురాజుల నృత్యాలుతోఅమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ పెద్దలు, తండా నాయకులు భక్తులకు "బోనాల జాతర" శుభాకాంక్షలు తెలిపారు.

# వీధి వ్యాపారికి తోపుడు బండి వితరణ

## – సప్తపది లయన్ క్లబ్ వివిఎం బంజర్ సహకారం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్** పీఎంజేఫ్ లయన్స్ కాపా మురళీకృష్ణ పీడీజీ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం బంజరు వారి ఆధ్వర్యంలో ఒక పేద వీధి వ్యాపారికి రూ. 10 వేలు విలువ కలిగిన తోపుడు బండి వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్స్ లయన్ మిట్టపల్లి జనార్దన్, లయన్ యస్ కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ లయన్ యస్ అనంత్, క్లబ్ బాధ్యులు లయన్ పెరుమాళ్ళ రామారావు, లయన్ నాళ్ళ జయరాం, లయన్ సుంకర సత్యనారాయణ, లయన్ ఖాజా మస్తాన్, లయన్ నేరేటి బాబురావు, లయన్ చవ్వా బాబురావు, లయన్ అనుమోలు సాంబశివరావు, లయన్ కొమ్మినేని సత్యనారాయణ, లయన్ నాళ్ళ నాగేశ్వరరావు, లయన్ బుడ్డి, లయన్ బ్యాంకు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఛైర్మన్ కుశాలువాతో సన్మానం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జులై 28 :** పట్టణానికి చెందిన, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా దంపతులు ప్రధాన అనుచరులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాగం ప్రభాకర్ చౌదరి, తన సతీమణి, నీరజదేవి ప్రభాకర చౌదరి నూతనంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ మహిళా ఛైర్మన్ గా ఎంపికైన శుభ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిఖమ్మం తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అందులో బాగంగా,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహిళా ఛైర్మన్ భాగం నీరజదేవి ప్రభాకర్ చౌదరికి ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక

## - గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

## - రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్** పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీ–నన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ ఛైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు



సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజాప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.

# ఎంపీపీ జడ్పీటిసి లకు ఘనంగా సన్మానం



- రసభసగా సాగిన మండల పరిషత్ సమావేశం
- సమావేశానికి గర్హాజరైన అధికారులపై ఆగ్రహం..
- ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జెడ్పిటిసి కిషోర్.



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** మండల ప్రజా పరిషత్ సమావేశం రసబసగా కొనసాగింది చివరి సర్వసభ్య సమావేశం కావున చాలామంది పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి గర్హాజరయ్యారు దీంతో ఎంపీపీ కోప్పూరి పూర్ణయ్య జడ్పిటిసి పర్సగాని తిరుపతి కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు సమావేశానికి హాజరుకాని అధికారులకు సోకజు నోటీసులు ఇవ్వాలని ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ కు ఎంపీడీవో కు తెలిపారు మాకు ఇంకా ఎనిమిది రోజులు పదవి ఉంది ఎనిమిది రోజులలో మేమేంటో చూపిస్తామని మండిపడ్డారు కనీసం చివరి వీడ్కోలు సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు హాజరు కాకపోవడం చాలా బాధాకరమన్నారు సమావేశం ప్రారంభ సమయానికి కాకుండా లేటుగా రావటమేంటి అని ప్రశ్నించారు ఈ సమావేశం ఎంపీపీ కోపూరు పూర్ణయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు మాకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీల నేతలకు,అధికారులకు మరియు,పంచాయతీ రాజ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు, అనంతరం అన్ని ప్రభుత్వ శాఖలు అధికారులు రాజకీయ పార్టీ నాయకులు అందరూ కలిసి జెడ్పిటిసి ఎంపీపీ లకు సాలవులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యంపీడిఓ తాసిల్దార్ కె అనంతరాజు ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హెల్తప్ వ్యవసాయ శాఖ అధికారి పల్లెల నాగయ్య వెటర్నరీ డాక్టర్లు శాఖల అధికారులు పాల్గొన్నారు

# లయన్స్ కంటిహాస్పటల్లో ఘనంగా "కాపా" జన్మదిన వేడుకలు

## - మూడు లక్షల రూపాయలు తో పలు సేవా కార్యక్రమాలు





**వైరా. సూర్యమేజర్ న్యూస్** వైరా లోని స్థానిక లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకులను కాపా గోపాలరావు వైరాలయన్స్ క్లబ్బుగ్రేట్ విజన్ క్లబ్ సభ్యులతో కలిసి కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు అధ్యక్షతన సేవ కార్యక్రమాలు నిర్వహించారు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య నిరుపేద విద్యార్థులకు రాయితీతో రెండు లాప్టాప్ లు నిరుపేదలకు నిత్య అవసర వస్తువులు కిట్లు పదిమంది నిరుపేద కూరగాయల వ్యాపారులకు పది తోపుడు బండ్లను పంపిణీ చేశారు. 15 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు సాయం చేసినప్పుడే మానవ జన్మకు సార్ధకతని పేదలు ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని అన్నారు. సమాజంలో మనతో పాటు ఇతర వర్గాల ప్రజల కూడా సుఖ సంతోషాలతో ఉండాలని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించినప్పుడే మానవ జన్మకు సార్ధకత ఉంటుందని అన్నారు. అనాధలకు సాయం చేయాలనుకుంటే సహృదయంతో ముందుకు రావాలని ఆయన కోరారు. పుట్టినరోజు సందర్భంగా మూడు లక్షల రూపాయలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైరా లయన్స్ క్లబ్ లను మురళీకృష్ణ అభినందించారు వైరా లోని రెండు లయన్స్ క్లబ్బులు కూడా సేవ మార్గంలో నడుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నాయని అన్నారు. వైరా కంటి హాస్పటల్ ద్వారా కొన్ని లక్షల రూపాయలతో ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో చెట్లను మురళీకృష్ణ నాటారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రెటరీ కోశాధికారులు అబ్బూరి రమేష్ మరికంటి రాంగోపాల్ ఉయ్యూరు రామకృష్ణ జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ ఛైర్మన్లు వుండ్రు వరలక్ష్మి పెనుగొండ ఉపేందర్ రావ్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు రీజియన్ సెక్రెటరీ పాయల్ నాగేశ్వరరావు వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ పి ఆర్ ఓ ఏపూరి రాజారావు క్లబ్ ల సభ్యులు పులికృష్ణార్జునరావు నాళ్ల నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు మచ్చ రామారావు మిట్టపల్లి నాగి సూర్యదేవర శ్రీధర్ వీరారెడ్డి చింతోజు నాగేశ్వరరావు సీత హనుమాయమ్మ నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు షేక్ లాల్ అహ్మద్ పిచ్చిరెడ్డి గజ్జల కృష్ణమూర్తి గంగవరపు కిషన్ రాయి కొల్లా రాంబాబు ఎనమద్ది శ్రీనివాసరావు మరికంటి శివ కొమ్మినేని అశోక్ ఉండ్రు అజయ్ జస్వంత్ వై బుచ్చి రామారావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం సూర్య బ్యూరో** ఖమ్మం, జూలై 28: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి 6 వందల పడకల ఆస్పత్రిగా ఏర్పాట్లు చేయనున్నట్లు, ప్రస్తుతం 450 పడకలే ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఆసుపత్రి లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులతో మర్యాదగా మెలగాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారని, ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో అవుట్ పేషంట్, ఇన్ పేషంట్, అందిస్తున్న సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు కేంద్రం ఎదురుగా డ్రైనేజి వ్యవస్థను సరిదిద్దాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. వారంలో పారిశుద్ధ్యం పూర్తిగా మెరుగుపర్చాలని, ఆసుపత్రి లోపల, ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు, కోట్లాది నిధులతో ఆసుపత్రుల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ...





**కూసుమంచి సూర్య మేజర్..** పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు.

## 37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్ళలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ. 8,16,500 లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి కుమార్, రామ సహాయం మాధవి రెడ్డి, హాఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డ నాగిరెడ్డి రమేష్ రెడ్డి , మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా మంత్రి పొంగులేటి:కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** రైతు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్ను వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కూసుమంచి మండల పర్యటనకు విచ్చేసిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేసి రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని కొనియాడారు. ప్రజలకు మేలు జరిగేలా జనరంజక బడ్జెట్ ను ప్రవేశ పెట్టి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. అదే విధంగా కూసుమంచి మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించి జూనియర్ కలశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చెన్ను వెంకటరమణ మాట్లాడుతూ కూసుమంచి మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసి పొంగులేటి అభివృద్ధికి చిరునామా గా నిలిచారని తెలిపారు.

# రాబోవు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

## – బిజెపి మండల కార్యవర్గ సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:** పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం బొర్రా నరసింహారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వర రావు పాల్గోన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేయడానికి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం కావాలని కోరారు. ప్రజా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి భవానీ శంకర్, ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు పేర్ల మహేష్ , వెంకటస్వామి, సత్యనారాయణ రెడ్డి, గాయం నాగరాజు, కా శివకృష్ణ, వాసం వంశీకృష్ణ , తేజవత్ కృష్ణ, కెలోత్ రమేష్ గారు, వేముల రామకృష్ణ, కారుమంచి రమేష్, జుజ్జరపు కృష్ణ, రాంబాబు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన బోనకల్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలో బోనాల వేడుక ఆదివారం వైభవంగా జరిగింది. గ్రామంలో భక్తులు సాయి నగర్ లోని నవదుర్గ ఆలయానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. యువతులు, మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అందరూ కుటుంబ సమేతంగా తరలి రావడంతో అమ్మవారి ఆలయం వద్ద సందడి నెలకొంది.

# కరెంటు పోల్స్ లేక ప్రజలు ఇబ్బందులు

## - ఎదులపురం పంచాయతీలో 40 కరెంట్ పోల్స్ కొరత

## - స్పందించిన తంబూరి దయాకర్ రెడ్డి కృతజ్ఞత తెలిపిన సురేష్ నాయక్





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** ఖమ్మం రూరల్ ఎదులాపురం గ్రామ పంచాయతీలో వరంగల్ క్రాస్ రోడ్ శ్రీరామ్ నగర్ మారుతి నగర్ వేంపటి నగర్ ఆదిత్య నగర్ చిన్నతండ, తాళ్లశతండా సత్యనారాయణపురం లలో 40 కరెంట్ పోల్స్ కొరత ఉండడం వలన కరెంట్ పోల్స్‌ను కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రిపూట కరెంట్ లేక చీమ్మ చీకట్లలో వెళ్లలిస్తోదంటు స్థానిక ప్రజలు తెలిపారు. పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తీసుకురాగా వెళ్లి పోల్స్ లేని ప్రదేశాలను పరిశీలించారు. వెంటనే ఎదులపురం ఏఈ క్రాంతి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎస్టిమేషన్ వేశి ఎస్టిమేటెడ్ పోల్స్ లిస్ట్ ను భూక్యా సురేష్ నాయక్ వెంటనే పాలేరు శాసనసభ్యులు రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిను కలిసి సమస్యను వివరించరు. వెంటనే స్పందించి కరెంట్ పోల్స్ సమస్యను పరిష్కరించడానికి స్థానిక ఎన్పీడీసీఎల్ అధికారులకు చారవాణి ద్వారా సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వెంటనే స్పందించిన తంబురి దయాకర్ రెడ్డి కు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ





**సూర్య బ్యూరో,ఖమ్మం రూరల్/కూసుమంచి/వైరా:** అనారోగ్య సమస్యతో మరణించిన, చికిత్స పొందుతున్న పార్టీ శ్రేణుల ఇళ్ళకు వెళ్లి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం జుజుల్ రావు పేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల నరసింహారావు, రాజు పేట లో ప్రభాకర్ రెడ్డి సతీమణి మరణించగా వారి మృతదేహాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైరా మండలం లో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటించారు. రెబ్బవరంలో భాస్కర్ నాయుడు తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వల్లాపురం గ్రామంలో వేల్పుల రామారావుకు శస్త్ర చికిత్స జరగగా.. వారి నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఖలీల్ నివాసానికి వెళ్లి.. ఇటీవల ఆయన తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో..: వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, శ్రీను, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, ఎడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీర భద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి వీరబాబు ను సన్మానించిన మంత్రి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రముఖ కవి చిలకబత్తిని వీరబాబు ను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఆర్. కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ అందించిన మహాత్మాగాంధీ సేవా పురస్కారం ను ఆదివారం మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. కవి వీరబాబు దంపతులను ఘనంగా సన్మానించి, అభినందించారు. సమాజం కు ఉపయోగపడే విధంగా రచనలు,కవిత్వం లు మరిన్ని వ్రాయాలని సూచించారు. ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ యువనేత



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** వైరా సీఐ సాగర్ ను కాంగ్రెస్ పార్టీ యువ నేత బీపీ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో గంజాయి బెడద గురించి ఆయన దృష్టికి తీసుకువచ్చారు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశానుసారం నిషేధిత గంజాయి అక్రమ రవాణాపై పోలీసు అధికారులు చర్యలు చేపడుతున్నప్పటికీ, రానున్న రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో రాపిడి యాక్షన్ ఏజెన్సీ బృందాలను ఏర్పాటు చేసి, నిషేధిత గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపి సమాజాన్ని కాపాడాలని కోరారు. సీఐ ని కలిసిన వారిలో బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భద్రునాయక్, భూక్య రమేష్ నాయక్, సూర్య తదితరులు ఉన్నారు.

## యాప్సెట్ కౌన్సిలింగ్ పోర్టల్ లో
# ఎస్బిఐటికి ఎటానమస్





**ఖమ్మం, సూర్య బ్యూరో**ఇటీవల ఎస్బిఐటీ కళాశాలకు యూజీసీ న్యూఢిల్లీ వారు 10 సంవత్సరాల పాటు ఎటానమస్ హోదాను కేటాయించిన నేపథ్యంలో ఈ ఎటానమస్ హోదాను జేఎన్టీయూ హైదరాబాద్ వారు కూడా అప్రూవల్ చేయగా, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వారు అప్సెట్ (ఎంసెట్) కౌన్సిలింగ్ పోర్టల్లో ఎస్బిఐటి కళాశాలను ఎటానమస్ గా గుర్తించడం జరిగినదిని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారుదీనికి ఆయన జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ బుర్రా వెంకటేశం, స్టేట్ కౌన్సిల్ అధికారులకు, ఎంసెట్ కన్వీనర్ శ్రీనివాస రావు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటానమస్ కళాశాలలో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం కలిగిందన్నారు. ఎటానమస్ హోదా వలన ఎస్బిఐటిలో విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉత్తమ అకాడమిక్స్, ట్రైనింగ్, పేరెన్నికగన్న బహుళ జాతి సంస్థలలో అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అని అన్నారు. కావున విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని ఎంసెట్ కౌన్సిలింగ్ లో ఎస్బిఐటీ కళాశాలను తమ తొలి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు.






# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయండి

### - ఖమ్మం కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల ఆదేశాలు



**ఖమ్మం, సూర్య బ్యూరో** .ఖమ్మం నియోజక వర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమస్యల పై జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో మంత్రి తుమ్మల సమీక్ష ఖమ్మం, జూలై 28: జర్నలిస్ట్ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి సత్వరమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో ఆదివారం క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో చర్చించి ఖమ్మం నగరంలో అవసరమున్న చోట ఖబరస్థాన్, షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం ఉండేలా చూడాలన్నారు. శిథిలావస్థలో ఉన్న సోషల్ వెల్ఫేర్ , మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు ఇతర ప్రభుత్వ స్కూల్స్ ఏవైనా ఉంటే తక్షణమే ఖాళీ చేసి వాటిని కూలగొట్టి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అవసరమున్న చోట తాత్కాలిక భవనాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ మంత్రి తుమ్మల సూచించారు. ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విషయంలో అపరిశుభ్రత ఉందని, అసౌకర్యంగా ఉందని ప్రజల నుంచి పిర్యాదులు ఉన్నాయని,
మున్సిపల్ కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం నగరంలో వరద నీరు ఎక్కడ నిలవకుండా డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా మెరుగుపరచాలని సూచించారు. సారథి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సత్వరమే ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ స్థలాల్లో పరిశుభ్రత ఉండేలా యజమానులకు తగిన ఆదేశాలు జారీ చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పౌర సమాజానికి పెను విపత్తుగా మారిన గంజాయి డ్రగ్స్ మహమ్మారి ఖమ్మం లో కనపడకుండా చేయాలన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ ప్రజలకు ఆహ్లాదం పంచేలా మౌలిక వసతుల కల్పన చేయాలనీ, మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు రహదారి మంజూరు అయిన నిర్మాణం సత్వరమే చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ఇచ్చారు. అర్బన్ పార్క్ లో ఆహ్లాదం కోసం ఏయే శాఖలు నిర్మాణం చేపట్టాలో శాఖల వారీగా నివేదిక తయారు చేయాలని, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను మణిహారంలా తీర్చిదిద్దాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సూరపునేని శేషుకుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కి ఎంపికైన కొత్తపల్లి రజిని

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సంఘం లో రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించి ప్రైవేట్ స్కూల్ ల సమస్యలు, హక్కుల కొరకు అహర్నిశలు కృషి చేసి కొన్ని వేలాది మంది విద్యార్థుల బంగారు భవిష్యత్ కి పునాదులు వేసిన స్వర్గీయ శ్రీ సూరపునేని శేషుకుమార్ కృషిని గుర్తు చేసుకుంటూ అతని జ్ఞాపకార్థంగా తెలంగాణ ప్రైవేట్ స్కూల్ యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్, ఖమ్మం లో నిరంతరం విద్యార్థుల భవిష్యత్ కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ఉపాధ్యాయురాలు కొత్తపల్లి రజిని ని శేషుకుమార్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కి ఎంపిక చేసి అవార్డు ని అతిధులు తెలంగాణ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు గారు, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్,గౌరవ సలహాదారులు యాదగిరి శేఖర్ రావు,ప్రధాన కార్యదర్శి రమేష్ రావు,కోశాధికారి రవీందర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాంతారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్ ట్రస్మా బాధ్యులు అందజేశారు. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులు రజినిను అభినందనలు తెలియజేసారు.... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డు కి ఎంపిక చేసినందుకు ట్రస్మా వైరా డివిజన్ అధ్యక్షులు బోడేపూడి కిరణ్, ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ అవార్డు తనలో మరింత బాధ్యతను పెంచింది అని ప్రతి నిత్యం విద్యార్థుల అభివృద్ధి కొరకు కృషి చేస్తాను అని తెలియజేసారు.

